5కే రన్ వాయిదా

హనుమకొండ, ఏప్రిల్ 15 : ఓటరు చైతన్యంపై మంగళవారం నగరంలో నిర్వహించనున్న 5కే రన్‌ను అనివార్య కారణాల వల్ల వాయిదా వేశామని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన తదుపరి తేదీని తెలియజేస్తామని అందులో పేర్కొన్నారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 15 : హనుమకొండ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించనున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడాకారులు ఈ నెల 16 నుంచి 23 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ తెలిపారు. హనుమకొండ జేఎన్ఎస్‌లో వివిధ క్రీడాంశాల్లో ప్రతి రోజు శిక్షణ ఇస్తామన్నారు.

20 నుంచి మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ

ఖిలావరంగల్, ఏప్రిల్ 15 : శివనగర్ భూపేశ్‌నగర్ కమిటీ భవనంలో ఈ నెల 20 నుంచి జర్దోసి మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ బీ సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల వయసు గల మహిళలు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం, మెటీరియల్ అందజేస్తామని, ఆసక్తి గల వారు 9949104515 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పరకాలలో క్రికెట్‌లో..

పరకాల, ఏప్రిల్ 15 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో పరకాలలో నిర్వహించనున్న వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ఈ నెల 20 నుంచి ప్రారంభమవుతుందని స్టార్ క్రికెట్ క్లబ్ (వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అనుబంధం) కార్యదర్శి అభినవ వినయ్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-14, 16, 19, 23 విభాగాల్లో బాలబాలికలకు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. నెల రోజుల శిబిరంలో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు https://www.hycricket.org వెబ్‌సైట్‌లో ఈ నెల 18లోపు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 88868 39822 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA
S.O.P.No. 03 OF 2024
Between:
1 . Mohd. Arif Hussain
2. Mohd. Shakeer Hussain .. Petitioners
And
1. The Employees Provident Fund Organisation, Rep. by its Regional PF Commissioner, I & OIC, Regional Office, Warangal.
2. To whomsoever it may concern. .. Respondents
NOTICE
To
(R.2) : To whomsoever it may concern
Whereas the above named Petitioners filed the above case to declare them as successors of Late Khaja Althaf Hussain S/o. Ahmed Hussain who died on 19-11-2020 be'fore the Hon'ble Court, in this regard any Person or Persons having any Objection(s) may file their objection(s) before the above mentioned Honourable Court on 02-05-2024 at 10.30 A.M., either personally or through an Advocate with Due Objections. If No body appears before the Honourable Court on the said Date, the petitioners will be declared as Successors of Late Khaja Althaf Hussain S/o. Ahmed Hussain deeming as nobody is having objection(s) in this Regard.
// BY THE ORDER OF THE COURT //
Sd/- SYED KHAJA QAMRUDDIN
Advocate, R/o. H.No. 1-1-976, Street No. 11, Siddarthanagar, Kazipet, Hanamkonda City.
Cell: 7659975306.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
ప్లాట్లు అమ్మబడును
★వరంగల్ ట్రైసిటికి హైవేలను ఆనుకొని ఉన్న మా వెంచర్లలో ప్లాట్లు తక్కువ ధరలలో అమ్మబడును. సంప్రదించవలసిన సెల్ నెంబర్. 9701396797.
NTW-323041
WANTED
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

నాలాల్లో డీసిల్టింగ్ ప్రక్రియ చేపట్టాలి

- గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- నగరంలోని నాలాలు, స్మార్ట్ సిటీ రోడ్ల పరిశీలన

వరంగల్, ఏప్రిల్ 15 : రానున్న వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నాలాల్లో డీసిల్టింగ్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం పద్మాక్షి కాలనీ రోడ్, శాయంపేట బొందివాగు, శాకరాశికుంట నాలా, జన్మభూమి జంక్షన్, మైసయ్య నగర్, శివనగర్ శ్మశాన వాటిక ప్రాంతాల్లోని నాలాలను పరిశీలించారు. వానాకాలం ప్రారంభమయ్యే నాటికి నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించాలని సీఎం హెచ్‌వో రాజేశ్‌ను ఆదేశించారు. అనంతరం పద్మాక్షి గుట్ట నుంచి హంటర్ రోడ్ మధ్య, కరీమాబాద్ నుంచి రంగశాయిపేట జంక్షన్ వరకు జరుగుతున్న స్మార్ట్ సిటీ రోడ్ల పనులను కమిషనర్ పరిశీలించి త్వరగా పూర్తి చేయించాలని ఎస్ఈ ప్రవీణ్‌చంద్రను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డీఈ రవికిరణ్, రంగారావు, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ఏఈ సతీశ్, హబీబ్, మొజామిల్, ఇన్స్పెక్టర్ సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

నామినేషన్లపై అవగాహన అవసరం

లోకసభ ఎన్నికల నామినేషన్ల సమర్పణపై రాజకీయ పార్టీలకు అవగాహన అవసరమని గ్రేటర్ కమిషనర్ అన్నారు. కార్పొరేషన్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 18 న నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమై 25న ముగుస్తుందన్నారు. తహసీల్దార్లు ఇక్బాల్ అహ్మద్, నాగేశ్వర్‌రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు బాకం హరిశంకర్, అనిల్, దాసరి రాజేశ్ పాల్గొన్నారు.

నాలాను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

చెరువులో శిశువు మృతదేహం గుర్తింపు

ఎల్కతుర్తి, ఏప్రిల్ 15 : మండలంలోని గోపాల్‌పూర్ చెరువులో నవజాత శిశువు మృతదేహాన్ని గుర్తించారు. పుట్టిన నాలుగైదు రోజుల వయసున్న బాలుడి మృతదేహం చెరువులో లభ్యం కావడంతో అందరి హృదయాలను కలిచివేసింది. వివరాల్లోకి వెళ్తే.. గోపాల్‌పూర్ చెరువులో సోమవారం చిన్నారి మృతదేహం తేలియాడుతుండడాన్ని స్థానికులు గమనించారు. దగ్గరకు వెళ్లి చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై గోదారి రాజ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాలుడి గురించి గ్రామంలో ఆరా తీసినా వివరాలు తెలియలేదు. కాగా, మృతి చెందితే చెరువులో పడేశారా? లేక ప్రాణం ఉండగానే చెరువులో వేశారా? అనేది తేలాల్సి ఉంది. ఇటీవల స్థానిక ఆస్పత్రుల్లో జరిగిన డెలివరీల గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు ఎస్సై చెప్పారు.

రైళ్లలో నుంచి పడి ఇద్దరి మృతి

కాజీపేట, ఏప్రిల్ 15 : కాజీపేట-ఉప్పల్ రైల్వేస్టేషన్‌ల మధ్య ఇద్దరు ప్రయాణికులు వేర్వేరు రైళ్లల్లో నుంచి జారి పడి మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఆగ్రాకు చెందిన అరుణ్ (21) ఆగ్రా నుంచి హైదరాబాద్‌కు దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఉప్పల్ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్లో నుంచి జారి పడి మృతిచెందాడు. సిర్‌పూర్ కాగజ్‌నగర్‌కు చెందిన ఫిరోజ్ (25) సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు కాగజ్ నగర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. హసన్‌పర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని జాగీర్ గ్రామ శివారులో రైల్లో నుంచి జారిపడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఫిరోజ్‌ను ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుల వద్ద దొరికిన ఆధారాలతో కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసినట్లు రైల్వే పోసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ సీఎండీ మనవడు..

హనుమకొండ, ఏప్రిల్ 15 : ఎస్‌పీడీసీఎల్ మాజీ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు మనమడు, హనుమకొండ సీడబ్ల్యూసీ చైర్మన్ అన్నమనేని అనిల్‌చందర్‌రావు కుమారుడు మేఘాంశ్ ఆదివారం రాత్రి హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డుపై జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మేఘాంశ్ మహీంద్రా యూనివర్సిటీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. మృతదేహాన్ని సోమవారం విద్యుత్‌నగర్‌లోని నివాసానికి తీసుకొచ్చారు. బాధితులకు పలువురు తమ సంతాపం తెలిపారు.

ఆన్‌లైన్ వేధింపులపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న ఏసీపీ విజయ్‌కుమార్

హనుమకొండ, ఏప్రిల్ 15 : బాలలు ఆన్‌లైన్‌లో లైంగిక వేధింపులకు గురికాకుండా ఉండేందుకు తల్లిదండ్రులకు అవగాహన అవసరమని సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం సుబేదారిలోని అసంత భవన్‌లో 'ఆన్‌లైన్ వేధింపుల నుంచి బాలల సంరక్షణ.. తల్లిదండ్రుల పాత్ర' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ కో ఆర్డినేటర్ బత్తుల కరుణ, జన్ను క్రాంతి, కానిస్టేబుల్ కిశోర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పరిక సుధాకర్, సింగారపు భాస్కర్ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

వరంగల్ లీగల్/మడికొండ, ఏప్రిల్ 15 : పాత కక్షలు మనసులో పెట్టుకొని వ్యక్తిని గొడ్డలితో నరికి చంపిన నిందితుడికి జీవితఖైదుతో పాటు రూ.5వేలు జరిమానా విధిస్తూ హనుమకొండ ప్రధాన న్యాయమూర్తి కృష్ణమూర్తి సోమవారం తీర్పు వెలువరించారు. కేసు వివరాల్లోకి వెళ్తే.. మడికొండ శివారు రాంపేట గ్రామానికి చెందిన దడబోయిన శంకర్‌కు అలుపుల సమ్మయ్యకు మధ్య పాత కక్షలు ఉండేవి. సమ్మయ్య రోజూ వాకింగ్ వెళ్లే సమయంలో అక్కడే ఓ బండపై పడుకుని కళ్లు మూసుకుని యోగాసనాలు చేయడం శంకర్ గమనించాడు. ఈ నేపథ్యంలో 2021 జూలై 10 ఉదయం 6:30 గంటల సమయంలో సమ్మయ్య యోగ చేస్తున్న సమయంలో గొడ్డలితో దాడి చేసి పారిపోయారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు మడికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి మామునూరు సీఐ రవికుమార్ నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. సరైన సాక్ష్యాధారాలతో చార్జిషీట్ దాఖలు చేశారు. వాటిని పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ గౌడ్ వాదించారు. కాగా నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ గౌడ్ చిత్రపటానికి మృతుడి కుటుంబ సభ్యులు పాలతో అభిషేకం చేశారు.

సంతకం ఫోర్జరీ చేసిన ముగ్గురి అరెస్టు

కమలాపూర్, ఏప్రిల్ 15 : మండలంలోని శనిగరం గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసిన బండి పరమేశ్వర్, సంగ నవీన్, గూడ రాజేశ్‌ను అరెస్టు చేసినట్లు సీఐ హరికృష్ణ సోమవారం తెలిపారు. కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి నకిలీ యాజమాన్య ధ్రువీకరణ పత్రం సృష్టించి ఆర్థికంగా లబ్ధిపొందేందుకు వారు ప్రయత్నించారని, కార్యదర్శి ఫిర్యాదు మేరకు వీరిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

అంబాలలో రేషన్ బియ్యం పట్టివేత

కమలాపూర్ : మండలంలోని అంబాల గ్రామంలో రేషన్ బియ్యం పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్, బోయిని అయిలుస్వామి ఇండ్లల్లో అక్రమంగా పీడీఎస్ బియ్యం నిల్వ చేసినట్లు సమాచారం వచ్చింది. ఎస్ఐ వీరభద్రరావు, సిబ్బంది వెంకటరమణ, మోహన్‌తో కలిసి ఇండ్లలో తనిఖీ చేసి 30క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు చెప్పారు. శ్రీనివాస్, అయిలుస్వామిని అరెస్టు చేసినట్లు సీఐ వెల్లడించారు.

వ్యక్తికి రూ.50వేలు జరిమానా

పరకాల, ఏప్రిల్ 15 : నిబంధనలు అతిక్రమించి గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తికి రూ.50వేల జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ పేర్కొన్నారు. గీసుకొండ మండలం జాన్‌పీరీ గ్రామానికి చెందిన భూక్యా కొమ్మాలు గుడుంబాను విక్రయిస్తుండడగా ఎక్సైజ్ అధికారులు పట్టుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అయినా అతడు గుడుంబా విక్రయిస్తూ మళ్లీ పట్టుపడ్డాడు. దీంతో తహసీల్దార్ రూ.50వేలు జరిమానా విధించారు.

వాహనాల తనిఖీలో నగదు సీజ్

పోచమ్మమైదాన్/గిర్మాజీపేట, ఏప్రిల్ 15 : వరంగల్ మట్టెవాడ పోలీసులు పోచమ్మమైదాన్ సెంటర్‌లో సోమవారం ఉదయం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. దేశాయిపేట రోడ్డు, మర్రి వెంకటయ్య కాలనీకి చెందిన పూనాటి రాజేశ్ కారులో రూ.3,37,000 తరలిస్తూ అనుమానాస్పదంగా కనిపించగా, ఆ డబ్బులను సీజ్ చేసినట్లు సీఐ తుమ్మ గోపి తెలిపారు. వాటిని ఎఫ్ఎస్‌టీ-1 టీమ్‌కు అప్పగించినట్లు పేర్కొన్నారు. అలాగే, గోవిందరావు పేటకు చెందిన ఆకుల యుగేంధర్ రూ.1,09800, వరంగల్ బ్యాంక్ కాలనీకి చెందిన బచ్చు చంద్రకాంత్ రూ.98,000 నగదును తమ కార్లలో తీసుకెళ్తుండగా వాహనాల తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ శివకుమార్ తెలిపారు.

తాగునీటి సరఫరాపై ప్రత్యేకాధికారుల నియామకం

ఒక అధికారికి 6 డివిజన్ల కేటాయింపు

వరంగల్, ఏప్రిల్ 15 : గ్రేటర్ కార్పొరేషన్‌లోని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారులను నియమించారు. ఈ మేరకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆరుగురు ప్రత్యేకాధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో అధికారికి ఆరు డివిజన్‌లను కేటాయించారు.

ప్రత్యేక అధికారులు వీరే..

అధికారులు	డివిజన్లు
విద్యా భారతి(జిల్లా మత్స్యశాఖ అధికారి)	1,2,4,5,6,54
ఎం మల్లయ్య (జిల్లా ఉపాధి అధికారి)	7,8,10,30,31
ఎం శ్రీను (జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి)	44,45,46,47,63,64
ఎల్ ప్రభాకర్(అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్)	48,49,50,51,52
ప్రవీణ్ కుమార్(జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి)	53,55,56,65,66
గోపాల్ (ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి)	57,58,59,60,61,62

టూరిజం కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ, ఏప్రిల్ 15 : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్(నిథమ్ గచ్చిబౌలి, హైదరాబాద్)లో టూరిజం కోర్సులు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖాధికారి శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీలో బీఎస్సీ, బీబీఏ, ఎంబీఏ అడ్మిషన్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు దేశంలోని హాస్పిటాలిటీ ఇండస్ట్రీలో అనేక అవకాశాలు లభిస్తాయన్నారు. వివరాలకు 9440816076, 9866919131 నంబర్లలో సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు.

ఖాళీ ప్లాట్ కబ్జా చేసిన బల్దియా ఉద్యోగి

కమిషనర్‌కు ఫిర్యాదుతో విచారణకు ఆదేశాలు

వరంగల్, ఏప్రిల్ 15 : నగరంలోని లోటస్ కాలనీలోని ఖాళీ ప్లాట్‌ను కబ్జా చేసిన మున్సిపల్ ఉద్యోగి నరేందర్‌పై బాధితులు గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు ఫిర్యాదు చేశారు. సోమవారం కార్పొరేటర్ మానస-రాంప్రసాద్, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లతో కలిసి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. బాధితుడు పాపిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట గ్రామ శివారు సర్వే నంబర్ 95లో 400 గజాల భూమిని కొనుగోలు చేశాడు. దాన్ని మున్సిపల్ ఉద్యోగి నరేందర్ దొంగ డాక్యుమెంట్లను సృష్టించి అతడి అత్త పేరుపై రిజిస్ట్రేషన్ చేశాడు. ఇంటి నంబర్, ఓనర్‌షిప్ సర్టిఫికెట్ తీసుకున్నాడు. కాగా, బాధితుడి ఫిర్యాదుతో కమిషనర్ కబ్జాపై విచారణ చేయాలని డిప్యూటీ కమిషనర్ రవీందర్‌ను ఆదేశించారు.

హనుమకొండ : మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఖిలావరంగల్ : మాట్లాడుతున్న కలెక్టర్ పీ ప్రావీణ్యా

నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య

హనుమకొండ/ఖిలావరంగల్, ఏప్రిల్ 15 : లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పీ ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం ఆయా జిల్లాల్లోని కలెక్టరేట్లలో ఎన్నికల నోడల్ అధికారులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, ఎంసీసీ, మెటీరియల్ మేనేజ్‌మెంట్, రవాణా, ఐటీ, స్వీప్ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలు, ఎన్నికల వ్యయ పరిశీలన, సీ-విజిల్‌కు వచ్చిన ఫిర్యాదులు, పెయిడ్ న్యూస్, పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ వివరాలు, కమ్యూనికేషన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన, చైతన్య కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు. ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. కాగా, ఈ నెల 18 నుంచి 25 వరకు వరంగల్ కలెక్టరేట్‌లో నామినేషన్ల స్వీకరణ దృష్ట్యా ఏర్పాట్లపై అధికారులకు ప్రావీణ్య తగిన సూచనలు చేశారు. కాగా, ఎన్నికల ఖర్చుల వివరాలను షాడో రిజిస్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని వరంగల్ అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి అన్నారు. కలెక్టరేట్‌లో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీడియో సర్వేలెన్స్ బృందాలతో ఆమె సమీక్ష నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకునేలా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. హనుమకొండలో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, వెంకట్‌రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ మహ్మద్ అబ్దుల్ బారి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్డీవోలు వెంకటేశ్, నారాయణ, జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో నాగపద్మజ, డీపీవో లక్ష్మీ రమాకాంత్, డీఈవో అబ్దుల్ హై, డీసీవో నాగేశ్వర్‌రావు, డీఎంహెచ్‌వో సాంబశివరావు, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, కిశోర్ కుమార్ పాల్గొన్నారు. అలాగే, వరంగల్‌లో జరిగిన సమావేశంలో డీఆర్వో శ్రీనివాస్, డీఆర్డీవో కౌసల్యదేవి, డీపీవో కల్పన, జడ్పీ సీఈవో రాంరెడ్డి పాల్గొన్నారు.

జీవోలపై చర్చకు సిద్ధం : ఎంపీపీ ప్రకాశ్‌రావు

ఖానాపురం, ఏప్రిల్ 15 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డి అభివృద్ధి పనుల కోసం తీసుకొచ్చిన జీవోలపై కాంగ్రెస్ నాయకులతో చర్చకు సిద్ధంగా ఉన్నామని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తండాలు, మారుమూల గ్రామాలకు ప్రధాన రహదారులతో కనెక్టివిటీ రోడ్లు నిర్మించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్ది కోట్లాది రూపాయలు మంజూరు చేయించారని, కానీ ఆయా పనులు నాలుగు నెలలుగా ముందుకుసాగడంలేదన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పనులెప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించామన్నారు. కానీ అవగాహన లేని స్థానిక కాంగ్రెస్ నాయకులు దొంగ జీవోలుగా అభివర్ణిస్తున్నారని పేర్కొన్నారు. అవి దొంగ జీవోలైతే తాము ముక్కు నేలకు రాస్తామని, అదే నిజమైన జీవోలని తేలితే కాంగ్రెస్ నాయకులు ముక్కు నేలకు రాస్తారా అని ప్రశ్నించారు. పాకాల ప్రతి పంట కాలువలపై తమకున్న అవగాహన ఏ కాంగ్రెస్ నాయకుడికీ లేదన్నారు. కొత్తూరు, రంగాపురం, రాగంపేట గ్రామాలకు ఎంపీటీసీ నిధులతో పాటు ఎమ్మెల్యే పెద్ది సీడీఎఫ్ వెచ్చించి అభివృద్ధి చేవారని తెలిపారు. అప్పటి మంత్రి దయాకర్‌రావును ఒప్పించి రూ.1.50కోట్లతో సీసీ రోడ్డు నిర్మించారని పేర్కొన్నారు. ఖానాపురం సొసైటీ జిల్లాలోనే ఐదుసార్లు ఉత్తమంగా నిలిచిందని, సొసైటీలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన జీవోలపై ఈనెల 19న ఖానాపురం హనుమాన్ విగ్రహం వద్ద ఉదయం 9గంటలకు చర్చించేందుకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు మస్తాన్, మౌళానా, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, లింగయ్య, ఉపేందర్‌రెడ్డి, శ్రీను, అశోక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

చెన్నారావుపేటలో చోరీ

చెన్నారావుపేట, ఏప్రిల్ 15 : మండల కేంద్రంలోని ఓ ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. కట్టయ్యపల్లికి చెందిన మండల మల్లేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, భార్య మల్లికాంబ, కుటుంబ సభ్యులు ఇంటిని కొద్ది రోజులు వదిలేసి మరోచోట నివసిస్తున్నారు. ఎవరూ లేని ఇంట్లో ఆదివారం రాత్రి దొంగలు చొరబడి 8గ్రాముల బంగారం, 100 గ్రాముల వెండి ఆభరణాలతోపాటు క్వింటాల్ బియ్యాన్ని ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు చేరుకొని ఆధారాలను సేకరించారు.

పత్తినాయక్‌తండా నర్సరీలో గ్రీన్ పరదా అపహరణ

నర్సరీలపై వాడే గ్రీన్ పరదాను అపహరించిన ఘటన మండలంలోని పత్తినాయక్ తండాలో ఆదివారం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి నిట్టు తెలిపిన వివరాల ప్రకారం.. తండా గ్రామ పంచాయతీకి చెందిన నర్సరీ మొక్కలను పెంచేందుకు వేసవి కాలం మొక్కలను కాపాడేందుకు ఉపయోగించే గ్రీన్ పరదాను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కార్యదర్శి తెలిపారు.

డీఎంహెచ్‌వో తనిఖీ

పర్వతగిరి, ఏప్రిల్ 15 : మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని వరంగల్ డీఎంహెచ్‌వో వెంకటరమణ సోమవారం తనిఖీ చేశారు. వడదెబ్బకు గురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

'ఆలయాల విలీనాన్ని రద్దు చేయాలి'

మడికొండ, ఏప్రిల్ 15: మడికొండ మెట్టుగుట్టపై ఉన్న శ్రీ స్వయంభూ లింగేశ్వరస్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాల విలీనంపై ఎండోమెంట్ శాఖ ఇచ్చిన సర్క్యులర్‌ను రద్దు చేయాలని కోరుతూ శివాలయం చైర్మన్ పైడిపాల రఘుచందర్ ఆధ్వర్యంలో సోమవారం పాలకమండలి సభ్యులు, భక్తులు నగరంలోని ధార్మిక భవన్‌లో ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అసిస్టెంట్ కమిషనర్ సునీతను వేర్వేరుగా కలిశారు. వారు మాట్లాడుతూ రామాలయం పూజారి ఉద్యోగాన్ని పర్మనెంట్ చేసి, పే స్కేల్ అందించాలని కోరారు. 2016లో అప్పటి ఈవో